**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం : **విజయవాడ,**

**తేది: 1 అక్టోబర్, 2017.**

## అక్టోబర్ 8న మోటూరు శతజయంతి సభ

ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు, పార్లమెంటేరియన్ మోటూరు హనుమంతరావు శతయంతి సభ ఈ నెల 8న విజయవాడ యం.బి.విజ్ఞాన కేంద్రంలో జరగనుంది. మోటూరు హనుమంతరావు సిపిఐ(యం) అగ్రనేతల్లో ఒకరు. కమ్యూనిస్టు ఉద్యమంలో వివిధ దశల్లో కీలకపాత్ర పోషించిన ఆయన 1964 నుండి 1981 వరకు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. పార్టీ పొలిట్‌బ్యూరో, కేంద్రకమిటీ సభ్యునిగా సుదీర్ఘకాలం సేవలందించారు. శాసనమండలి సభ్యునిగా, రాజ్యసభ సభ్యునిగా ఆయన ప్రజల వాణిని వినిపించారు. ప్రజాశక్తి దినపత్రిక వ్యవస్థాపక సంపాదకునిగానూ, రాజకీయ, సైద్ధాంతిక, సామాజిక అంశాలపై పదునైన రచనలను అందించారు. శతజయంతి సంవత్సర ప్రారంభ సూచికంగా **"నయా ఉదారవాద, నియంతృత్వ మతతత్వానికి ప్రత్యామ్నాయం"** అనే అంశంపై సిపిఐ(యం) పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీ ప్రకాష్ కరత్ ప్రసంగిస్తారు. వామపక్ష శ్రేయోభిలాషులు, ప్రజాతంత్రవాదులు సభలో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

**(పెనుమల్లి మధు)**

రాష్ట్ర కార్యదర్శి